# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 06 అక్టోబరు, 2026 | పేజీలు : 08


## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/వేములవాడ:** ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలు వేములవాడ జూనియర్ కళాశాల మైదానంలో కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీలు కొనసాగుతుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి పరిశీలించి. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పోటీల నిర్వహణ, క్రీడాకారులు పాల్గొనడం పై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కాకా కృషి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి:** మాజీ కేంద్ర మంత్రివర్యులు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం వెంకటస్వామి (కాకా)బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.స్వర్గీయ వెంకటస్వామి జయంతి వేడుకలను సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. కాక వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాక వెంకటస్వామి తన జీవితాన్ని పూర్తిగా ప్రజా సేవకు అంకితం చేసిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. రాజకీయ పదవులను ప్రజా సంక్షేమానికి వినియోగిస్తూ, ముఖ్యంగా కార్మికులు,పేదలు,బడుగు బలహీన వర్గాలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సంక్షేమం కోసం కాక వెంకటస్వామి చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.తనను రాజకీయంగా ఎంతగానో ప్రోత్సహించిన కాక వెంకటస్వామి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తనతోపాటు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాక వెంకటస్వామి సేవలను కొనియాడుతూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్,వేముల రాజేష్,పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్,కౌన్సిలర్లు, నాయకులు కుంట సుధాకర్, జె.సుముఖ్,కస్తూరి శ్రీనివాస్, నిశాంత్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.




### ప్రజావాణి దరఖాస్తులను
## పెండింగ్‌లో ఉంచొద్దు: కలెక్టర్



**ప్రజాపక్షం/కరీంనగర్:** పాత కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 145 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఇక నుండి కొత్త కలెక్టరేట్‌లో ప్రజావాణి**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వచ్చే వారం నుండి నూతన కలెక్టరేట్ (ఐడిఓసి) మీటింగ్ హాల్ లో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే సోమవారం నుండి నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని, ప్రజావాణి కారయ్రక్రమం అక్కడే నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం :** కరీంనగర్ కొత్త కలెక్టరేట్లో ఊడిపడిన సీలింగ్ "అంటూ సోషల్ మీడియాలో కొన్ని సోషల్ మీడియా లో ప్రసారం చేస్తున్న అసత్యపు వార్తలను కలెక్టరేట్ అధికారులు ఖండించారు. సోషల్ మీడియాలో చూపిస్తున్న దృశ్యాలు పాత కలెక్టరేట్ ఆడిటోరియానికి సంబంధించినవని వెల్లడించారు. సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన దృశ్యాలు కొత్త కలెక్టరేట్ కు సంబంధించినవి కావని, ప్రసారమైన వార్తలు పూర్తిగా అసత్యమని అన్నారు. సత్య దూరమైన ఇలాంటి వార్తలు ప్రసారం చేయవద్దని కలెక్టర్ కోరారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల:** మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గడ్డం వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, జిల్లా విద్యాధికారి మొండయ్య, డీవైఎస్ఓ రాందాసు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మార్మోగిన వేములవాడ జూనియర్ కళాశాల మైదానం

### రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సందడిగా క్యాంప్ ఫైర్ వేడుకలు
### తీన్మార్ డప్పుల సప్పుడు.. ఆటపాటలతో చిందులేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రాంగణమైన వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆదివారం రాత్రి ఉత్సాహపూరిత వాతావరణంతో మార్మోగింది. పోటీల్లో భాగంగా నిర్వహించిన క్యాంప్ ఫైర్, సాంస్కృతిక వేడుకలు క్రీడాకారులతో పాటు హాజరైన ప్రజలను విశేషంగా అలరించాయి. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో స్వయంగా ఎమ్మెల్యేనే క్రీడాకారులతో కలిసి ఆటపాటలకు ఉత్సాహంగా చిందులేశారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల చైర్మన్లు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు మరియు వివిధ పార్టీల నాయకులు తెలంగాణ జానపద పాటలకు, తీన్మార్ డప్పుల దెబ్బకు అనుగుణంగా అడుగులేస్తూ సందడి చేశారు. నిత్యం విధుల్లో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం క్రీడాకారులతో కలిసి డాన్స్ చేయడంతో ప్రాంగణమంతా పండగ వాతావరణం సంతరించుకుంది. క్రీడాకారుల్లో మానసిక ఉల్లాసాన్ని, ఐక్యతను నింపేందుకు ఏర్పాటు చేసిన ఈ క్యాంప్ ఫైర్ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాల నడుమ విజయోత్సవాన్ని తలపించాయి.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన బండ్రి అజయ్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గౌడ అశోక్ తన కుమార్తె గౌడ శ్రీవల్లికు 100% వికలాంగత్వం ఉందని తనకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరి తన ఇంటికి సింగరేణి



ప్రాజెక్టు వారు ప్రాజెక్టు నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పారమితర విద్యార్థులు



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ తెలంగాణ రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ తెలిపారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టెన్నిస్ పోటీలలో 7వ తరగతికి చెందిన సిహెచ్ అన్విక్షనందన్ అండర్14 విభాగంలో, 10వ తరగతికి చెందిన బి.సుకీర్త్ అండర్17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పారమిత పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావుతోపాటు డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వియుయం ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమన్వయకర్తలు నాగరాజు, భవానీ, వ్యాయామ ఉపాధ్యాయులు యస్.రాజు, యం.సాగర్‌లు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కదిలిన రోడ్డు పనులు!



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం నుండి కాసర్లగడ్డ బస్టాండ్ వరకు గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన రోడ్డు పనులు ఎట్టకేలకు సోమవారం తిరిగి ప్రారంభమయ్యాయి.గతంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గంగాపూరి నుండి ఓడేడ్ వరకు రోడ్డు పనులను చేపట్టారు.ఇందులో భాగంగా గాజులపల్లి నుండి కాసర్లగడ్డ బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణం విజయవంతంగా పూర్తయింది.అయితే,అక్కడి నుండి ఓడేడ్ మూలమలుపు వరకు రోడ్డు వెడల్పు చేసే క్రమంలో కొన్ని సాంకేతిక,ఇతర కారణాల వల్ల పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి.దీంతో గత కొన్ని నెలలుగా వాహనదారులు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో నిలిచిపోయిన పనులను ఎట్టకేలకు సోమవారం పునఃప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ పనులను త్వరగా పూర్తి చేసి రవాణా ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## న్యాయవాదులపై దాడులు శోచనీయం



**ప్రజాపక్షం/కరీంనగర్:** న్యాయవాదుల సంరక్షణ చట్టం వచ్చినాదాడులు జరగడం శోచనీయమని కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ విచారం వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో బోదాసు రమేష్ అనే న్యాయవాదిపై జరిగిన దాడి సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు లో విధుల బహిష్కరణ చేసి నిరసన వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాటం చేసే క్రమంలో న్యాయవాదుల పైనే దాడులు జరిగితే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందనే విషయాన్ని సమాజం గమనించాలని అన్నారు. ఇలాంటి దాడుల సంస్కృతి ఇలాగే కొనసాగితే విజ్ఞానవంతులు న్యాయవాదులు వృత్తికి రాలేరని ఆవేదన వ్యక్తం చేసారు. దాడులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకుని, రమేష్ పై నమోదైన కౌంటర్ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం దృష్టి సారించాలని నిరసన లో పాల్గొన్న పలువురు సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంయుక్త కార్యదర్శి సుంకె దేవకిషన్,క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి సీనియర్ బెజ్జంకి శ్రీకాంత్,ఈసి సభ్యులు చెల్లోజు భూమాచారి,ఏ.రాములు,చౌడమల్ల వీరస్వామి,బి శంకర్,మహేందర్,బి.శ్రీకాంత్,శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీని ప్రకటించి వెంటనే అమలు చేయాలని టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణలు డిమాండ్ చేశారు. సోమవారం చందుర్తి మండలంలోని వివిధ పాఠశాలల్లో టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 2023 జూలై నుంచి ఇప్పటివరకు 3 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా పిఆర్‌సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరద్ధరించాలని అన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలపాటు ఉద్యోగిగా సేవ చేసిన రిటైర్డ్ అయినా పెన్షనర్ల బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల టిఆర్టిఎఫ్ నాయకులు ఈగ శ్రీనివాస్, బండ నరసయ్య, బోయినపల్లి మండల అధ్యక్షుడు చిలకపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండల కేంద్రానికి మినీ స్టేడియం మంజూరు



**ప్రజాపక్షం / గంగాధర / బోయినపల్లి :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి రూ.12 కోట్లతో మినీ స్టేడియం మంజూరైంది. బోయినపల్లి గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ అక్టోబర్ 3న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ మినీ స్టేడియం నిర్మాణం చేపట్టనున్నారు.

**యువతకు క్రీడా వేదికగా:** మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుతో స్థానిక యువతకు క్రీడల్లో శిక్షణ పొందేందుకు ప్రతిభను చాటుకునేందుకు మెరుగైన వేదిక అందుబాటులోకి రానుంది. వివిధ క్రీడలకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడంతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.

**ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మంజూరు:** చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం యువత, క్రీడల పట్ల ఉన్న చిత్తశుద్ధితో ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడలశాఖ మంత్రి వాకిటి శ్రీహరితో మాట్లాడి మినీ స్టేడియం మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేశారని బోయినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ తెలిపారు.

**రూ.12 కోట్ల నిధులకు ప్రభుత్వ అనుమతి:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లోని నిధుల నుంచి రూ.12 కోట్లను మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయిస్తూ ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వులతో బోయినపల్లి మండలంలో క్రీడా మౌళిక వసతుల అభివృద్ధికి మార్గం సుగమమైంది.

**ఎమ్మెల్యేకు సువీన్ యాదవ్ కృతజ్ఞతలు:** బోయినపల్లి మండలానికి మినీ స్టేడియం మంజూరు చేయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యంకు సువీన్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ మినీ స్టేడియం మంజూరు చేయించడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మండల ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం




**ప్రజాపక్షం/కరీంనగర్ రూరల్ :** సీతారాంపూర్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల సుదర్శన్ రెడ్డిని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. అక్టోబర్ 2న హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆయనకు బెస్ట్ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆయనను అభినందించారు. నల్ల సుదర్శన్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటి పరిధిలో 5, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 5, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 16 సంవత్సరాలు సేవలందించారు. మొత్తం 26 సంవత్సరాల అనుభవంతో ఉపాధ్యాయ విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నారని అధ్యాపకులు కొనియాడారు. డా.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ఆయన సేవలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. సీనియర్ అధ్యాపకులు వేణుమాధవ్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి ఎంతో మంది ఉపాధ్యాయులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంజీవరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌యులో పరీక్షల శిక్షణ కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్ రూరల్:** శాతవాహన విశ్వవిద్యాలయంలో విద్యార్థులను వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు సెంటర్ ఫర్ కంపిటిటివ్ ఎగ్జామ్స్ (పరీక్షల శిక్షణ కేంద్రం) ను సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరియంలో ఉప కులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప కులపతి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించడమే కేంద్రం ముఖ్య ఉద్దేశమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ పెద్దపల్లి మాట్లాడుతూ నిపుణులతో ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.డి.హరికాంత్, ప్రొఫెసర్ కె.పద్మావతి, డా.ఎస్.రమాకాంత్, అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన కార్మిక పక్షపాతి, సామాజిక సేవకుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం గడ్డం వెంకటస్వామి జయంతిని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులు కాకా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రగతికి కార్మికులే పునాది అనే బలమైన విశ్వాసంతో పని చేసిన గొప్ప వ్యక్తి కాకా అని కార్మికులకు డిగ్నిటీ ఆఫ్ లేబర్ గౌరవం లభించాలనే భావనతో వెంకటస్వామి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతోపాటు వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాల విద్యార్థిని కోలేటి కనిష్కకు ఐఐటీ మద్రాస్‌లో సీటు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** గాయత్రి జూనియర్ కళాశాల, పెద్దపల్లి లో ఇంటర్మీడియట్ ఎంపీసీ పూర్తి చేసుకొన్న విద్యార్థిని కోలేటి కనిష్క, ఐఐటి మద్రాస్ నిర్వహించిన ప్రత్యేక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి బీఎస్సీ డేటా సైన్స్ అండ్ అప్లికేషన్స్ కోర్సులో సీటు సంపాదించింది.ఈ సందర్భంగా కోలేటి కనిష్క మాట్లాడుతూ, గాయత్రి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అందించిన ప్రత్యేక శ్రద్ధ,నాణ్యమైన బోధన, నిరంతర మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధించగలిగానని పేర్కొంది. తన విజయానికి సహకరించిన అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. విద్యార్థిని విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మహనీయుల స్ఫూర్తిని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం.వెంకట స్వామి (కాక) జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన మహనీయులు గడ్డం.వెంకట స్వామి (కాక) కేంద్ర మంత్రిగా, వివిధ పదవులు చేపట్టి, ప్రజలకు సేవ చేశారని,అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు.జి.వెంకట స్వామి అందించిన స్ఫూర్తితో మనందరం పని చేయాలని,విధులు నిర్వహించే సమయంలో అట్టడుగు వర్గాల వారికి మన వంతు సహకారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.మన ప్రాంతంలోని పేదలకు వెంకటస్వామి అనేక సేవలు అందించారని, ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, సిపిఓ రవీందర్,ఇంటర్మీడియట్ అధికారిణి కల్పన, యువజన,క్రీడా శాఖ అధికారి సురేష్,కలెక్టరేట్ సిబ్బంది,జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



# బీరుపూర్ నరసింహుని హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రము లోని పుణ్యక్షేత్రం మైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండి లెక్కింపు సోమవారం లెక్కించగా హుండి ఆదాయం రూ. 4,72,50700 లు వచ్చినావి,ఇట్టి లెక్కింపు కార్యక్రమం లో దేవాలయ కార్యనిర్వాహనాధికారి D. కిరణ్ , రాజమొగిలి,ఇన్స్పెక్టర్ దేవాదాయ శాఖ,జగిత్యాల దేవాలయ రేనావేషన్ కమిటీ చైర్మన్ చీర్నెని శ్రీనివాస్,కమిటీ సభ్యులు,ఎలమట్ల హరీష్, సర్పంచ్ బీర్పూర్,ఉపసర్పంచ్ ఎనగంటి జితేందర్, ఆలయ అర్చకులు పెద్ద సంతోష్, చిన్న సంతోష్, మదు చార్యులు, సిబ్బంది రఘు, వెంకటేష్, తుంగూరు సంతోషి మాత సేవ సమితి సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# శరన్నవరాత్రోత్సవాలకు అంకురార్పణ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రోత్సవాలకు సోమవారం పురోహితులు రవీందర్ శర్మ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై జి. నవీన్ కుమార్, గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శంకర్, సర్పంచ్ బద్దం గోపి,ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,దుర్గా కమిటీ అధ్యక్షుడు గూడ రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు అలిశెట్టి రాజారెడ్డి,క్యాషియర్ అల్లాడి ధనుంజయ్,సెక్రటరీ మట్టెల రామ్‌కుమార్,దుర్గాదేవి సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషణ మాసం కార్యక్రమం

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని ఐతుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం2లో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేకల అంజవ్వ,ఉపసర్పంచ్ గోలి సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పిల్లలకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా వారి శారీరక,మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంజమ్మ,ఆశా వర్కర్ నిర్మల,చిన్నారులు, పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల లాభాల వాటా ప్రకటించాలి



**ప్రజాపక్షం/రామగిరి :** అర్జీ 3 ఏరియా లోనీ సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ సోమవారం ఓసిపి1, ఓసిపీ2, ఎఎల్పి గనుల డిపార్ట్మెంట్ల సింగరేణి కార్మికుల లాభాల వాటా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన 59 వేల కోట్ల రూపాయల బాకాయిల సింగరేణి సంస్థకు చెల్లించి కార్మికుల యొక్క లాభాల వాటా ప్రకటించాలని ఏఐటియుసి నాయకులు ఆయా గనుల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్జీ3 బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి , అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి టీ. రావు , ట్రెసరర్ వెంకట స్వామి , ఆర్గనైజ్ సెక్రటరీ రంజిత్ , మీడియా ఇన్చార్జ్ పరిపూర్ణ చారి ,ఓసిపి 1,అసిస్టెంట్ సెక్రెటరీ మల్లేష్ ,వర్సిటీ2 పిట్ సెక్రటరీ యం. సురేష్ , ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ ఇప్ప గంగాధర్ ,నాన్న ఆపరేషన్ ఫిట్ సెక్రటరీలూ ఎ.పోశం,రమేష్ ,అన్ని గనుల అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్,జిఎం కమిటీ మెంబర్స్,సేఫ్టీ మైన్స్ కమిటీ మెంబర్స్,పిట్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** లారీ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై అందరూ ఐక్యమై పోరాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య అన్నారు. సోమవారం పూసాల పెద్దమ్మ గుడి వద్ద రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఇందులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ రైస్ మిల్స్ లలో పనిచేస్తున్న లారీ డ్రైవర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 6 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, చట్టబద్ధమైన పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, వారాంతపు సెలవులు, పండగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న పేద కార్మికులైన లారీ డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాండ్ర అంజయ్య, అధ్యక్షులుగా పోగుల తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా జంగా తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా మంజూరు అహ్మద్ బేగ్, కాసర్ల మహేందర్ రెడ్డి, రబ్బాని, మజహర్,మునీర్,ఆసంపల్లి శంకర్, మాతంగి శంకర్,దాసరి సంతోష్,వాజీద్ ఆలీ, కొల్లూరి అంజయ్య,నజీర్,మల్లేష్, సారయ్య, ఇమ్రాన్ సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు,తదితర లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో సో&రిప్ సంస్థ ఆధ్వర్యంలో వరి వరహాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్న, సన్నకారు రైతు, జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండ రవి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి–పొడి పద్ధతిలో వరి సాగు చేయడం, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు ఖర్చులు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి రైతు ఈ విధానాన్ని అవలంబిస్తే వ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందని అన్నారు.అనంతరం సామాజిక చైతన్య గేయాలతో రైతులను అలరించారు. కార్యక్రమంలో ఆరుతడి పంటలు సాగు చేసిన రైతులకు ప్రోత్సాహకంగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒజ్జ సంపత్ యాదవ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సో&రిప్ సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ స్వప్న, పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ ప్రత్యూష, వినోద్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కాల్వల సంపత్, రాయనవేణి రవి ముదిరాజ్, గొల్లె శ్రీనివాస్, మొగిలి అనిల్, రామాంజన్ తదితరులు పాల్గొన్నారు.దాదాపు 200 మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా బొడ్డెమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలవ్యాప్తంగా బొడ్డెమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మండల పరిధిలోని ముత్తారం, ఓడేడు, పారుపల్లి, కేషనపల్లి, ఖమ్మంపల్లి, లక్కారం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మహిళలు, యువతులు ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా మహిళలు మట్టితో బొడ్డెమ్మను ప్రతిష్ఠించి, రంగురంగుల పూలతో అలంకరించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో బొడ్డెమ్మను ఉంచి, చుట్టూ చేరి సాంప్రదాయ బొడ్డెమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో నృత్యాలు చేశారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకల్లో మహిళలు ఎంతో ఆనందంగా గడిపారు. మండలవ్యాప్తంగా బొడ్డెమ్మ పాటల కోలాహలంతో వీధులన్నీ పండు3గ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# 9న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కేకే ఎంటర్ప్రైజెస్ లో సంస్థలో మొత్తం 40 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇందులో సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్లు 10 పోస్టులు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ 30 పోస్టులు ఉన్నాయని తెలిపారు. ఈ ఉద్యోగాల పని ప్రదేశం పెద్దపల్లి ప్రాంతంలో ఉంటుందని పేర్కొన్నారు.సోలార్ ఫిట్టింగ్ టెక్నీషియన్ పోస్టులకు మెకానికల్/ఎలక్ట్రికల్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన పురుష అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.15,000 వేతనం అందజేస్తారని తెలిపారు.సేల్స్ ఎగ్జిక్యూటివ్స్/సేల్స్ ఆఫీసర్స్ పోస్టులకు ఎస్ఎస్సీ/ఇంటర్/డిగ్రీ/ఎంబీఏ విద్యార్హతలు కలిగిన పురుషులు, మహిళలు అర్హులని, ఎంపికైన వారికి నెలకు రూ.20,000 వేతనం అందజేస్తారని జిల్లా ఉపాధి కల్పనాధికారి తెలిపారు.ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు అక్టోబర్ 9వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రం (ఉంటే)తో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం (IDOC) మొదటి అంతస్తులోని రూమ్ నంబర్ 233, పెద్దకల్వల, పెద్దపల్లిలోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయానికి హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు 8985336347, 8121252443 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన కోర్టు మంజూరుపై న్యాయవాదుల హర్షం



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జికమ్అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు మంజూరు కావడంతో స్థానిక న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కోర్టు మంజూరులో చొరవ చూపిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ధర్మపురిలో కోర్టుకు శాశ్వత స్థలం,భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని న్యాయవాదులు మంత్రి అడ్లూరిని కోరారు.ఎండపల్లి మండలంలోని మూడు గ్రామాలను ధర్మపురి కోర్టు పరిధిలోకి తీసుకురావాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందేల రమేష్,ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్,జాజాల రమేష్,అప్పాల నిరంజన్, రౌతు రాజేష్, అలుక వినోద్,గూడ జితేందర్ రెడ్డి,గడ్డం అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ఆఫీస్ పక్కనే ప్రాణసంకటం

**ప్రజాపక్షం/ముత్తారం:** అధికారుల కనులకు అత్యంత సమీపంలోనే ప్రమాదం పొంచి ఉన్నా, సంబంధిత శాఖాధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.సాక్షాత్తు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న ఓ రైతు పొలంలో ఇనుప విద్యుత్ స్తంభం ఒకవైపునకు పూర్తిగా వంగిపోయి దర్శనమిస్తోంది.ప్రస్తుతం వరి పొలం నిండా నీరు ఉండటంతో పాటు,ఆ స్తంభం ఏ క్షణాన కింద పడిపోతుందో తెలియని భయంకర పరిస్థితి నెలకొంది. నిత్యం పొలంలో పనులు చేసుకునే రైతులు,కూలీలు ఆ విద్యుత్ స్తంభాన్ని చూసి ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గడుపుతున్నారు.కళ్ల ముందే ఇంత పెద్ద ప్రమాదం పొంచి ఉన్నా, పక్కనే ఉన్న ప్రభుత్వ కార్యాలయాల అధికారులు కానీ, విద్యుత్ శాఖ సిబ్బంది కానీ పట్టించుకోకపోవడంపై స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అపశ్రుతి జరిగి ప్రాణ నష్టం సంభవించిన తర్వాత స్పందిస్తారా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,తక్షణమే ఆ ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని,తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని మండల కేంద్ర రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జర్నలిస్టు కాలనీని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ మున్సిపల్ నాంపల్లి పరిధిలోని జర్నలిస్టు కాలనీని సోమవారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, ప్రభు త్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సొసైటీలో ఫోర్త్ అసిస్టెంట్ కాకుండా కొనసాగుతున్న జర్నలిస్టుల సమస్యలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉం టుందని అన్నారు. ప్రభుత్వ పరంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏమైనా సమస్య ఉంటే అధి



కారులను దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి మున్సిపల్ ద్వారా చేయాల్సిన పనులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ కాశ శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ కుమార్, పట్టణ సీఐ వీరప్రసాద్, ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ శ్రీనివాస్, డి ఈ వెంకటరమణ, డి ఈ అనిల్, ఏ ఈ అరవింద్. కాలనీలో కొత్తగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు దాసరి దేవేందర్, ప్రధాన కార్యదర్శి ఎన్.టి బాబు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తుమ్మనపల్లి జనార్ధన్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సొసైటీ గౌరవ సలహాదారు రాపల్లి శ్రీనివాస్, కోశాధికారి దూలం రఘు, జాయింట్ సెక్రటరీ అమరగొండ కిషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నూగూరి మహేష్, సోదర యూనియన్ నాయకులు శ్రీనివాస్, మల్లేశం, రఫీ, ఎల్లారెడ్డి మరియు సహచర మిత్రులు పాల్గొన్నారు.

## గోదాము తనిఖీ

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం రోజున దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. పర్యవేక్షణలో ఎన్నికల వి భా గ పర్యావేక్షకురాలు జ్యోతి, జగిత్యా ల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్, పాల్గొన్నారు.

## అదనపు చార్జీలు చెల్లిస్తాం రైతులు అధైర్య పడొద్దు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు ఆధ్వర్యంలో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు రైతుల బృందం సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గత సంవత్సరం పండించిన చెరుకు పంట కామారెడ్డి షుగర్ ఫ్యాక్టరీ తరలించగా 350 రూపాయల అదనపు చార్జీలు రైతులు భరించారని దాంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వంచే వాటిని ఇప్పించాలని రైతులు కోరగా మంత్రి స్పందించి త్వరలోనే రైతులకు అదనపు చార్జీలు అందిస్తామని తెలిపినట్లు చెరుకు రైతుల బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,జాల రెడ్డి,నారాయణరెడ్డి,జీవన్ లింగ రెడ్డి,గంగారెడ్డి,తదితరులున్నారు.

## రహదారి వెంట.. తాగునీటి వృథా

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలో మిషన్ భగీరథ పైప్‌లైన్ దెబ్బతినడంతో తాగునీరు వృథాగా పోయింది. మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పోచమ్మ గుడి వద్ద సోమవారం పైప్‌లైన్ పగిలి నీరు రోడ్డుపైకి చేరింది.దీంతో పెద్ద మొత్తంలో తాగునీరు వృథాగా పోవడంతో పాటు రహదారిపై నీరు నిలిచింది.పైప్‌లైన్ దెబ్బతిన్న విషయాన్ని సంబంధిత అధికారులు వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విలువైన తాగునీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,తరచూ పైప్‌లైన్లు దెబ్బతినకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్లో సోమవారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి సుల్తానాబాద్ పట్టణ మహిళామణులకు ఇ ందిరమ్మ చీరలను పంపిణి చేసి అనంతరం సుల్తానాబాద్ మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజి రు ణాల కింద రూ.6.94 కోట్ల చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమ ణ రావు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కోటిమం ది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా రేవంత్ సర్కా ర్ అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వాల హయా ంలో మహిళల అభివృద్ధి శూన్యం అని, కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి మ హిళలను కోటీశ్వరులను చేయాలనే గట్టి సంకల్పంతో ముందుకు వెళ్తాందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయ ంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో మహిళా సోదరీమణుల సౌకర్యార్థం రూ. 5 కోట్లతో ఇందిరా మహిళా శ క్తి భవనం నిర్మాణం జరిగిందని,భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. సుల్తానాబా ద్ అభివృద్ధికి నిర ంతరం కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మ న్ అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరి యు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘాలు మ రియు మహిళా సోదరిమానులు, పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ముస్తాబవుతున్న భీమేశ్వరాలయం

**ప్రజాపక్షం/వేములవాడ :** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల ప్రతీకలైన సద్దుల బతుకమ్మ, విజయదశమి (దసరా) పర్వదినాల నేపథ్యంలో భీమేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.భక్తులు ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు ఆలయ యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది.

**విద్యుత్ కాంతులతో శోభాయమానం :** ఉత్సవాల సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయానికి రంగురంగుల విద్యుద్దీపాలు, సీరియల్ సెట్లు, హై–మాస్ట్ ఫోకస్ లైట్లను అమర్చే పనులు వేగంగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ మండపంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలువుదీర్చేందుకు ప్రత్యేక పూజా మండపాన్ని సైతం సిద్ధం చేస్తున్నారు. భీమేశ్వర సదన్ వద్ద బతుకమ్మ, దాండియా వేడుకలు మహిళా భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా బతుకమ్మ ఆడటానికి, కోలాటం, దాండియా నృత్యాలు చేయడానికి వీలుగా భీమేశ్వర సదన్ వద్ద ఉన్న విశాలమైన పార్కింగ్ ప్రదేశాన్ని సిద్ధం చేస్తున్నా రు. అ



క్కడ విద్యుత్ వెలుగులతో పాటు భక్తులకు అవసరమై న సదుపాయాలు కల్పిస్తున్నారు. బతుకమ్మ నిమజ్జనం ప్ర శాంత వాతావరణంలో జరిగేలా దేవస్థానం ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టారు.

**క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన ఈఈ రాజేష్ :** ఆలయ ఈవో రమాదేవి ఆదేశాల మేరకు భీమేశ్వరాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, ముస్తాబు పనులను ఆలయ ఈఈ రాజేష్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. పనులన్నీ సకాలంలో పూర్తి కావాలని, వారు వెంట ఇంజనీరింగ్ విభాగం అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కాలనీలో పక్షపాతం వద్దు: లాయక్ పాషా



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్ :** వేములవాడ పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటన సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే (హెచ్–143) ఆధ్వర్యంలో పాత్రికేయులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. కాలనీ వద్దకు చేరుకున్న ప్రభుత్వ విప్‌ను పూలమాలలు, శాలువాలతో జర్నలిస్టు నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. అనంతరం జర్నలిస్టు కాలనీలో నిర్వహించిన సమావేశ వేదిక వద్ద ఇతర ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకపక్షంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వివాదానికి వేదికైంది. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ పరిధిలో మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో నిబంధనలను అతిక్రమించి ఫ్లెక్సీలను ప్రదర్శించడంపై టీయూడబ్ల్యూజే (హెచ్–143) ప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సభా వేదిక వద్ద ఆ వివాదాస్పద ఫ్లెక్సీని వెంటనే తొలగిస్తేనే తమ సంఘం సభ్యులంతా సమావేశంలో భాగస్వాములవుతారని, లేని పక్షంలో ఈ కార్యక్రమానికి పూర్తిగా దూరంగా ఉంటున్నామని, టీయూడబ్ల్యూజే (హెచ్–143) రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య తెగేసి చెప్పారు. ఆ ఫ్లెక్సీని తొలగించకపోవడంతో జర్నలిస్టులు తమ నిర్ణయానికి కట్టుబడి ఆ సమావేశానికి హాజరుకాకుండా దూరంగా ఉండిపోయారు. ఈ పరిణామాల అనంతరం లాయక్ పాషా, కొలిపాక నరసయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జర్నలిస్టులందరినీ ఒకే విధంగా చూడాలని, ఏ ఒక్క వర్గానికో లేదా సంఘానికో ప్రాధాన్యం ఇస్తూ పక్షపాతంగా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. వేర్వేరు యూనియన్లు ఉన్నప్పటికీ జర్నలిస్టులందరి సమస్యలు, సంక్షేమ లక్ష్యాలు ఒకటేనని గుర్తుచేశారు. కాలనీ మౌలిక వసతుల కల్పనతో పాటు, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు పొందని అర్హులైన పాత్రికేయులందరికీ ప్లాట్లు దక్కేలా చొరవ చూపాలని కోరారు. ఇదే విషయంపై లాయక్ పాషా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును కార్యక్రమ వివరాలను అడగగా మున్సిపల్ ఆధ్వర్యంలోనే జరుగుతున్నట్లు చైర్మన్ తెలిపినట్లు ఆయన వివరించారు. మున్సిపల్ కార్యక్రమంలో ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలను, ఫ్లెక్సీల ప్రదర్శనను ఎంత మాత్రం సహించేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రికి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇస్రాజ్ పల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ దుర్గా మాత శరన్నవ రాత్రుల ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కి సాదరంగా ఆహ్వాన పత్రికను అందజేశారు.శ్రీ శ్రీ త్రికూట ఆలయ నిర్మాణ దాత బాలసాని లక్ష్మ ణస్వామి చేతుల మీదుగా మంత్రి కి ఈ ఆహ్వాన పత్రికను సమర్పించి, ఉత్సవాలకు రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నిశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపెల్లి గంగన్న , మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్,రైతు సంఘం అధ్యక్షులు సాన కొమురయ్య, ఇప్ప రమేష్,తదితర ముఖ్య నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్‌డే

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ సోమవారం ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు ఎనిమిది మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ గారికి నేరుగా వివరించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల :** ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు.ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి, నరసింహ రావు,తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ మహేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన 17 మంది అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రజల నుంచి మొత్తం 7 పిటిషన్లు స్వీకరించారు. వీటిలో మున్సిపల్ శాఖకు సంబంధించి 3, పోలీస్ శాఖకు 1, విద్యుత్ శాఖకు సంబంధించి 3 పిటిషన్లు ఉన్నాయి.పిటిషన్లను సంబంధిత శాఖల అధికారులకు అందజేసిన ఎంపీడీఓ మహేందర్ రెడ్డి.. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థుల ర్యాలీ

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** జాతీయ వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వన్యప్రాణులను కాపాడాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని నినాదా లు చేస్తూ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అంతకుముందు సా ం ఘిక సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అటవీ, వన్యప్రాణు ల పరిరక్షణపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, డిఆర్ఓ తిరుపతి, సెక్షన్ అధికారులు బాలా జీ, మోహన్ రావు, తులసీదాస్, అతారుద్దిన్, అక్తర్, రవీనా, రజిత, బీట్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెగుళ్ల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/పెంచికలపేట్ :** వరి పంటలో తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో మందులు పిచికారీ చేస్తే పంట నష్టాన్ని నివారించవచ్చని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఎకరానికి 120 గ్రాముల ట్రైసైక్లాజోల్ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని, లేదా సిఫార్సు చేసిన కార్బెండజిమ్, అజాక్సిస్ట్రోబిన్ వంటివి వినియోగించాలని సూచించారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, క్రమం తప్పకుండా పంటను గమనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీవిద్య, రైతు రాజన్న పాల్గొన్నారు.

## విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి అన్నారు. పట్టణంలోని గ్రీన్ పార్కులో కాకా విగ్రహ ఏర్పాటుకు సోమవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన భూమిపూజ నిర్వహించారు. కార్మికులు, ప్రజల ఆకాంక్ష మేరకే ఆయన పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేలా విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్‌రెడ్డి, నాయకులు పైడిమల నర్సింగ్, సోత్కు సుదర్శన్, ఆకారం రమేష్, గుడ్ల రమేష్, నోముల ఉపేందర్, ఏడుకొల పవన్ పాల్గొన్నారు.

## కాకా సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/బెల్లంపల్లి టౌన్ :** బడుగు, బలహీన వర్గాలు, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత నేత గడ్డం వెంకటస్వామి (కాకా) అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు సోమవారం కాకా 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుడిసెవాసుల హక్కులు, సింగరేణి కార్మికుల సంక్షేమం, బలహీన వర్గాల విద్య, తెలంగాణ సాధన కోసం కాకా చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్



**ప్రజాపక్షం/మందమర్రి :** గని కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేశ్ డిమాండ్ చేశారు. మందమర్రి ఏరియా శాంతిఖని గని ఆవరణలో సోమవారం పిట్ సెక్రటరీ రత్నం ప్రవీణ్ అధ్యక్షతన కార్మికుల సమస్యలపై గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాగం మల్లేశ్, మైన్ ఇంచార్జ్ మంతెన రమేష్ మాట్లాడుతూ బొగ్గు గని కార్మికులకు బోనస్ చట్టం, లాభాల్లో వాటా సాధించడంలో ఎఐటియుసి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ జెన్‌కో నుంచి రావాల్సిన సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం లాభాల వాటా ఇవ్వాలని, పని ప్రదేశాల్లో రక్షణ పరికరాలు, భద్రతా సామగ్రిని అందుబాటులో ఉంచాలని కోరారు. జెన్‌కో బకాయిల వి డుదలను డిమాండ్ చేస్తూ ఈ నెల 9న హైదరాబాద్‌లోని జెన్‌కో ప్రధాన కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నం ఇల్లయ్య, మహంకాళి సంతోష్, సారయ్య, రాజ య్య, రా మకృష్ణ, రాజ్‌కుమార్, వెంకటేష్, బుచ్చయ్య, శ్రీ కాంత్, రా మచందర్, ఎస్కే బాబా, నాగరాజు, మైన్స్, సేఫ్టీ కమిటీల సభ్యులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యం



**ప్రజాపక్షం/జన్నారం :** ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన నిరంతరం కృషి చేస్తుందని పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల కోఆర్డినేటర్ మంచు రాజ్ కిరణ్ అన్నారు. కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో భూమాచారి చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సోమవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిని ఒక కిలోమీటర్‌కు తగ్గించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. అలాగే మురిమడుగు సత్యసాయినగర్‌లో దళితుల ఇళ్ల సమీపంలో అటవీశాఖ అధికారులు తవ్విన కందకాల వల్ల ప్రమాదాలు జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, వెంటనే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆవుల సాగర్, పవన్ కళ్యాణ్, ఏ. చరణ్, మూగల వెంకటేష్, బి. రాజ్ వెంకట్, బి. రాజేందర్, సంజీవ్, బద్రి, సురేష్ గౌడ్, స్వరాజ్, సిద్ధార్థ, సుజిత్ పాల్గొన్నారు.

# 24 గంటల విద్యుత్ అందించాలి



**ప్రజాపక్షం/కౌటాల :** వ్యవసాయానికి నిరంతరం 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ తాటిపల్లి గ్రామ సర్పంచ్ బడిగే సంతోష్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఉత్తమ్ జాదేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతల వల్ల పంటలకు సకాలంలో నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పంటలను కాపాడేందుకు కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎల్ములే దత్తు, బండు, నితీశ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం వీడాలి: శెట్టి ప్రవళిక



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** నస్పూర్ గేటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించినా పాలకులు స్పందించకపోవడం దారుణమని బిఎస్‌పి ఇసి సభ్యురాలు శెట్టి ప్రవళిక మండిపడ్డారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాలను పరామర్శించకుండా నిర్లక్ష్యం వీడాలన్నారు. మృతులు బహుజనులు కావడం వల్లే పట్టించుకోవడం లేదా అని ప్రశ్నించారు. వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు రోడ్డు భద్రత చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించి ఆదుకోవాలని, ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శెట్టి శంకరయ్య, నరేష్, సంధ్య, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# బడుగుల అభ్యున్నతికే కాకా జీవితం



**ప్రజాపక్షం/వాంకిడి :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జీవితాన్ని అంకితం చేశారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్ అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో సోమవారం కాకా 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహాల్కర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన కాకా.. సింగరేణి కార్మికుల సంక్షేమానికి, దేశవ్యాప్తంగా కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ పథకాల అమలుకు విశేష కృషి చేశారని కొనియాడారు. పార్టీలు, మతాలకు అతీతంగా పేదలకు అండగా నిలిచిన జననేత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, శ్యామ్‌రావు లహుజీ, అరుణ్, దుర్గం చింటు, చునార్కర్ లడ్డు, మారుతి, బద్దాజీ, రమేష్, బిక్షపతి, వెంకటి పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాకా వెంకటస్వామి

**ప్రజాపక్షం/నస్పూర్ :** కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు గడ్డం వెంకటస్వామి (కాకా) అని డిసిపి ఎ.భాస్కర్ అన్నారు. కాకా జయంతి సందర్భంగా నస్పూర్‌లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఎస్‌సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు చాతరాజుల దుర్గాప్రసాద్, కిషన్, రౌఫ్ ఖాన్, నీరటి రాజేశ్వరి, క్రాంతి పాల్గొన్నారు.

## 36 శాతం లాభాల వాటా ఇవ్వాలి



**ప్రజాపక్షం/కాసిపేట :** సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలను పారదర్శకంగా ప్రకటించి కార్మికులకు 36 శాతం వాటా వెంటనే చెల్లించాలని టిబిజికెఎస్ నాయకుడు సారంగపాణి డిమాండ్ చేశారు. లాభాల ప్రకటనలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ కాసిపేట 2 గని మేనేజర్ రమేష్‌కు సోమవారం సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిసి ఆరు నెలలైనా లెక్కలు తేల్చకపోవడం సరికాదన్నారు. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సిఎం దృష్టికి తీసుకెళ్లాలని, కార్మికుల ఖాతాల్లో లాభాల వాటాను వెంటనే జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమాస తిరుపతి, యాదగిరి, గోలెం సతీష్, భాస్కర్, విశాల్, సతీష్, రాజేశం, కార్తీక్, సుమన్, వెంకటేష్, మహేందర్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ బడులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నస్పూర్ :** ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎస్ఎ 1 పరీక్షలు జరుగుతున్న సమయంలో ఫీజులు చెల్లించలేదని విద్యార్థులను పరీక్షలకు అనుమతించకుండా వేధిస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం తరగతులు నిర్వహించడమే కాకుండా, విద్యార్థిపై దాడి చేసిన నస్పూర్‌లోని మార్టిన్స్ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, గోపాల్, నితీష్, రేగుంట క్రాంతి, బచ్చలి అభిరామ్, రాజబాబు, జస్వంత్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 14 దరఖాస్తులు




**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 14 దరఖాస్తులు అందినట్లు ఎంపిడిఒ కోట ప్రసాద్ తెలిపారు. వివిధ శాఖలకు చెందిన 10 మంది అధికారులు హాజరై అర్జీలను స్వీకరించారు. వీటిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవి 7, భూ సమస్యలపై 5, విద్య, ఐకెపి విభాగాలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయన్నారు. అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నిబంధనల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోన గిరి భాస్కర్ ఆధ్వర్యంలో జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మ ద హనం చేశారు. కోట్లాది మంది ఓటు హ క్కును నోటీసులు ఇవ్వకుండా తీసేయటం రాజ్యాంగ విరుద్ధమని, బిజెపి చేతిలో కీలు బొమ్మగా పని చేస్తున్నారని ఆరోపించారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల ఆర్థిక సాయం

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : ఇటీవల గల్ఫ్‌లో మృతి చెందిన కోనాపూర్‌కు చెందిన పొన్నం హరీష్‌గౌడ్ కుటుంబానికి ఆయనతో కలిసి గల్ఫ్‌లో పని చేస్తున్న తోటి కార్మికులు అండగా నిలిచారు. వారు జమ చేసిన రూ.64500లు సోమవారం బాధిత కు టుంబ సభ్యులకు అందజేశారు. ఆపద లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవటం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని గల్ఫ్‌లో పని చేస్తున్న హరీష్‌గౌడ్ తోటి కార్మికులు మానవతా దృక్పథంతో స్పందించి కుటుం బానికి ఆర్థిక సాయమందించినందుకు ప్ర ముఖ పాత్ర పోషించిన సుందరగిరి పర మేష్, పొన్న రాజులను హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో అంజయ్య, సంజీవ్, తిరుపతి, రాజు, జలం దర్, రాజు, అనిల్, భాస్కర్, మహేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష

ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ ఎఎస్‌ఐ దేవిడ్ వాస మృతికి కారణమైన కారు డ్రైవర్ మహ్మద్ జకీర్ షరీఫ్‌కు ఏడాది జైలు శిక్ష, రూ.2500 జరిమానా విధిస్తూ బోథ్ జెఎఫ్‌సిఎం న్యాయమూర్తి కుంభ సందీప్ సోమవారం తీర్పునిచ్చారు. అప్పటి ఎస్‌ఐ సుమన్ దాఖలు చేసిన చార్జిషీట్, కోర్టు డ్యూటీ అధికారుల సాక్ష్యాధారాల ఆధారంగా నేరం రుజువు కావడంతో శిక్ష విధించారు.

## నీళ్లు లేక నిమజ్జనాలు బంద్



ప్రజాపక్షం/నేరడిగొండ: ఎల్‌నినో ప్రభా వంతో ఆదిలాబాద్ జిల్లాలో తీవ్ర నీటి కొర త ఏర్పడింది. వినాయక నిమజ్జనాల సమ యంలో వాగులు, చెరువుల్లో నీరు లేకపోవ డంతో విగ్రహాలను ఇసుక మేటలపైనే వది లేయాల్సిన పరిస్థితి దాపురించింది. జలవన రులు పూర్తిగా ఎండిపోవడంతో భక్తులు క్ష మించు వినాయక అంటూ వేదన చెందుతు న్నారు. రానున్న రోజుల్లో తీవ్ర కరువు ముం చుకొస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# చదువుకు పేదరికం అడ్డుకావద్దు

### బోథ్ మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్



ప్రజాపక్షం/బోథ్ : పేదరికం కారణంగా ఏ ఒక్క ప్రతిభా వంతుడైన విద్యార్థి కూడా ఉన్నత చదువులకు దూరం కాకూడదని బోథ్ మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్ పేర్కొ న్నారు. నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న బోథ్ గ్రామానికి చెందిన విద్యార్థి ఇర్నాల సాయిచరణ్ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని ఆయన చలించిపోయారు.విద్యార్థి కళాశాల ఫీజులు,ఇతర ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ.10,000 ఆర్థిక సహా యాన్ని అందించారు.ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, చదువుకోవాలనే తపన,ప్రతిభ ఉన్న నిరు పేద విద్యార్థులకు సమాజం అండగా నిలవాల్సిన అవ సరం ఉందన్నారు. పూసలు అమ్ముకునే నిరుపేద కు టుంబం నుంచి వచ్చి ప్రతిష్ఠాత్మక మెడికల్ సీటు సాధిం చిన సాయిచరణ్ పట్టుదలప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ నిరుపేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్ల ప్పుడూ ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు.కాగా తమ కుమారుడి ఉన్నత చదువుకు పెద్ద మనసుతో అండగా నిలి చిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్‌కు విద్యార్థి తల్లిదం డ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పం చుల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బొత్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్,మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, బొడ్డు శ్రీనివాస్, వీడిసి అధ్యక్షుడు అల్లకొండ పోతన్న,సిరిసే సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# మిజోరం మాజీ గవర్నర్‌తో.. అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ప్రతినిధులు భేటీ



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ప్రతినిధులు హైదరాబాద్ నగరంలో మిజోరం మాజీ గవర్నర్ కుమ్మనం రాజశేఖరన్, అలాగే 2003–2004 శబరిమల మేల్‌శాంతి గోశాల విష్ణు వాసుదేవన్ నంబూద్రి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానిం చారు.నవంబరు నెలలో శబరిమల సమీపంలోని నారా యణ తోడ గ్రామంలో,ప్రతి నెలా ఆలయం తెరిచే సమ యంలో శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వ ర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నా మని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ సత్కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాల్సిందిగా వారిని ఆహ్వా నించారు.ఈ సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను ప్రతినిధులు వివరించారు. గత ఐదేళ్లుగా వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన భక్తు లకు పాలు, పండ్లు, తాగునీరు అందించడంతో పాటు, కొండగట్టు అంజన్న సన్నిధిలో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్ మేళా వంటి సామాజిక కార్యక్ర మాలు కూడా నిర్వహించామని వెల్లడించారు.ట్రస్ట్ నిర్వ హిస్తున్న సేవలను తెలుసుకున్న మాజీ గవర్నర్ కుమ్మనం రాజశేఖరన్ స్పందిస్తూ వారిని ప్రత్యేకంగా అభినందిం చారు.ఈ కార్యక్రమంలో శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ప్రతినిధులు రాజేందర్ గౌడ్,గౌరవ అధ్యక్షులు జ్యోతి ర్మయి,పిఆర్ఒ మారుతి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుడిని ఆదుకోవాలని విజ్ఞప్తి



ప్రజాపక్షం/బోథ్ : మండలంలోని కౌట (బి) గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు గంగాధర్ వీరేష్ గత కొంతకాలంగా నరాల బలహీనత,రక్తహీనత,యూరిక్ యాసిడ్ వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబా నికి చెందిన ఈయన గత కొన్ని రోజులుగా మంచానికే పరి మితం కావడంతో కుటుంబీకులు ఆపన్న హస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. వ్యాధిని నయం చేసేందుకు గాను అప్పులు చేసి ఆసుపత్రుల చుట్టూ తిరిగారు.ఆర్థిక పరిస్థితి దీనావస్థలో ఉండడంతో చేసేదిలేక కుటుంబీకులు ఆదు కునే దాతలు కోసం ఎదురు చూస్తున్నారు.గ్రామ పారి శుద్ధ కార్మికుని దీనావస్థను చూసిన గ్రామస్తులు తమతో చేతనైనంతవరకు సహాయం చేస్తున్నారు.గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కిషోర్ కుమార్ 5000 రూపా యలు ఆర్థిక సహాయం అందించగా, బోథ్ కు చెందినా మదర్ డ్రీమ్స్ ఫౌండే షన్ వారు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన భవాని యూత్ వారు మరో ఐదు వేల ఆర్థిక సాయం అందిం చారు. అనేకమంది గ్రామ యువకులు పెద్దలు తోచినం తగా 500 నుండి 1000 రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు. అయితే వ్యాధి బారిన పడ్డ వీరేశమును ఆదుకునేందుకు మరి కొంతమంది దాతలు వస్తే పేద కుటుంబానికి చెందిన ఈయన ప్రాణాలు దక్కుతాయని గ్రామస్తులు అంటున్నారు.

# అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు

### ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు

### మాజీ మున్సిపల్ చైర్మన్ త్రివేణి గంగాధర్

ప్రజాపక్షం/ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని 3వ వార్డులో నరేంద్ర డిగ్రీ కళాశాల సమీపంలో అనుమతులకు విరు ద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవటం లేదని మున్సిపల్ మాజీ చైర్మన్ త్రివేణి గంగాధర్ ఆరోపించారు. ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ భవనంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. నరేంద్ర డిగ్రీ కళాశాల పక్కన తనకు 943 గ జాల రిజిస్ట్రేషన్ స్థలముందని తెలిపారు. మున్సిపల్ నుం చి అనుమతులు పొందినట్లు చెబుతున్న పుప్పాల శివరాజ్, రజిత, మగ్గిడి వెంకటేష్‌లు తన స్థలాన్ని ఆక్రమించి నిర్మా ణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారి ఆంజనేయులు పలుమార్లు ఫి ర్యాదు చేసినప్పటికీ నిర్మాణ పనులు నిలిపివేసి తగిన చ ర్యలు తీసుకోవటం లేదన్నారు. ఈ విషయమై మున్సిపల్ కార్యాలయానికి అనేకసార్లు వెళ్లి ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదని గంగా ధర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై తాను హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. గతంలో తాను మున్సిపల్ చైర్మన్‌గా పని చేసినప్పటికీ తన సమస్యకు పరి ష్కారం లభించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అధికారులు ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ చొరవ తీసు కుని అనుమతులకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని త్రివేణి గంగాధర్ కోరారు.

## భైంసాలో డీజిల్ కొరతతో ఇబ్బందులు



ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలో డీజిల్ కొరతతో వాహనదారులు,వ్యవసాయదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల్లో డీజిల్ నో స్టాక్ అంటూ బోర్డులు దర్శనమిస్తుం డగా,మరో బంక్ లో ఆన్ లైన్ ప్రాబ్లమ్ అంటూ వినియోగదారులను వెనక్కి పంపుతున్నారు.దీంతో డీజిల్ కోసం వాహనదారులు, రైతులు బంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ పను లకు,వాహనాలకు డీజిల్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.అయితే భైంసాలోని ఓ బంక్ లో డీజిల్ అందుబాటులో ఉండ టంతో భారీగా వాహనాలు బారులు తీరాయి.డీజిల్ కొరతకు కారణ మేంటి,సరఫరా ఎప్పుడు సాధారణ స్థితికి వస్తుందోనని వాహనదా రులు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పైప్ లైన్ లీకేజీ.. నీళ్లన్నీ రోడ్డు పాలు!



ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేలాది లీటర్ల మంచినీరు రోడ్డు పాలవుతోంది. పట్టణంలోని న్యూ నారాయణ స్వీట్ హోమ్ ముందర గల ప్రధాన మంచినీటి సరఫరా పైప్ లైన్ తీవ్రంగా లీకేజీ కావడంతో గత ఆరు రోజులుగా తాగునీరు నిరంతరాయంగా రహదారిపై వృథాగా ప్రవహిస్తోంది. ఒకవైపు పలు వార్డుల్లో తాగునీటి ఎద్దడితో ప్రజలు అల్లాడుతుంటే, మరోవైపు ఇలా విలువైన నీరు వృథాగా పోతున్నా సంబంధిత మున్సి పల్ అధికారులు, సిబ్బంది కనీసం కన్నెత్తి అయినా చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ కారణంగా రో డ్డంతా జలమయమై ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ లీకేజీకి మరమ్మ త్తులు చేపట్టి తాగునీటి వృథాను అరికట్టాలని పట్టణ ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : కార్మి కుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బిఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కె 7 గనికి నూతన పిట్ కమిటీని సోమ వారం ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన నియామక పత్రాన్ని ఏరియా కార్యదర్శి రాజారాం కిరణ్ కుమార్ గని మేనేజర్ తిరుపతికి అందజేశారు. పిట్ కార్యదర్శిగా కుంట రాజు, సహాయ కార్యదర్శిగా అలిగేటి వెంకటేష్, కోఆర్డినేటర్‌గా బోయిన మల్లయ్య, జాయింట్ సెక్రటరీలుగా సామల కిషోర్, చవాన్ కరందాస్, అనుగుల శ్రీకాంత్, కటుకూరి కొండల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మండల నరేష్, బొమ్మ కంటి రవి, మెట్ల నాగరాజు, సామ అశోక్ ఎంపికయ్యారు. ఈ కార్య క్రమంలో నాయకులు జెళ్ల తిరుపతి, కనవెన సాగర్, అప్పల బీరయ్య, మిట్ట మధుకర్, కొమ్ము బాపు పాల్గొన్నారు.

## అధ్యాపకుడికి సన్మానం



ప్రజాపక్షం/బెల్లంపల్లి టౌన్ : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న గజెల్లి మోహన్ పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన సందర్భంగా సోమ వారం కళాశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. రాజస్థాన్ లోని సన్‌రైజ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన ఆయనను ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు ఉన్నత విద్యార్హతలను సాధించే దిశగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. తన పీహెచ్‌డీ సాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరు పతి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ గుంతలతో పొంచి ఉన్న ప్రమాదం

**ప్రజాపక్షం/వాంకిడి :** మండలంలోని బంబారా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం రహదారి పక్కన తవ్విన గుంతల కారణంగా శనివారం ఓ కారు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడగా స్థానిక యువత అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. గుంతలో పడబోతున్న కారును గమనించిన యువకులు వెంటనే స్పందించి సహాయం అందించడంతో అందులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైనేజీ పనుల కోసం గుంతలు తవ్వి వదిలేయడంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర గుంతలను పూడ్చడంతో పాటు డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. పనులు పూర్తయ్యే వరకు ప్రమాద సూచికలు, తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## లాభాల్లో 40 శాతం వాటా ఇవ్వాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం వాటా చెల్లించాలని ఎఐటియుసి నాయకుడు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సంస్థకు రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు శ్రీరాంపూర్ డివిజన్‌లోని పలు గనుల్లో సోమవారం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సమీపిస్తున్నా లాభాలు ప్రకటించకపోవడం సరికాదన్నారు. ఉత్పత్తికి అవసరమైన సామగ్రి, రక్షణ పరికరాలు సమకూర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే బాజీ సైదా, కిషన్‌రావు, కొమురయ్య, చంద్రమోహన్, బుచ్చయ్య, అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## ఘనంగా కాకా జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జైపూర్ :** మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 97వ జయంతి ఉత్సవాలను సోమవారం జైపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి మంతెన లక్ష్మణ్ మాట్లాడుతూ సింగరేణిని కాపాడి 1.20 లక్షల కుటుంబాలకు అండగా నిలిచిన కార్మిక పక్షపాతి కాకా అని కొనియాడారు. ఆయన ఆశయాలను కుమారులు మంత్రి వివేక్ వెంకటస్వామి, వినోద్, మనవడు పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్, అంజన్ గౌడ్, నగేష్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచులు, ఎస్‌సి సెల్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** పోలీసుల వేధింపులకు భయపడి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేసిన పోసాని సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబ సభ్యులు, సంఘం సభ్యులు సోమవారం ఆందోళన చేపట్టారు. సుధాకర్ ఆత్మహత్యయత్నం ఘటన అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో పాటు సంఘం సభ్యులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీస్‌స్టేషన్ గేటు ఎదుట బైఠాయించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, ఆందోళనకారుల మధ్య వాగ్వాదం చోటు ఏసుకున్నట్లు తెలిపారు. ఎఎస్సై సత్తార్ తమను రెచ్చగొట్టేలా వ్యవహరించారని ఆరోపిస్తూ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయటంతో పాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. దీంతో ప్రధాన రోడ్డుపై కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. బాధిత కుటుంబం చేసిన ఆరోపణలపై పోలీసుల వివరణ, అధికారికంగా నమోదైన కేసు వివరాలు తెలియాల్సి ఉంది

## రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గం నియామకం



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పోతన్‌కర్ లక్ష్మీ నారాయణ, వైస్‌చైర్మన్‌గా డాక్టర్ శీనునాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మధ్యాహ్నం రెడ్‌క్రాస్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఎన్నికల అధికారి శ్రీనివాస్ నిర్వహించారు. జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించిన 15 మంది సభ్యుల్లో 15 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. 8 మంది సభ్యుల కోరం ఉన్న ఎన్నికల నిర్వహించవచ్చని ఎలక్షన్ అధికారి తెలిపారు. పూర్తిస్థాయిలో సభ్యులు హాజరైన సందర్భంగా చైర్మన్, వైస్‌చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర రిప్రెసెంటేటివ్‌లకు నామినేషన్ సమర్పించారు. చైర్మన్‌గా లక్ష్మీ నారాయణ, వైస్‌చైర్మన్‌గా శీనునాయక్, కోశాధికారిగా నాగరాజు, అనిల్‌లు నామినేషన్ వేశారు. ఒక్కో పోస్టుకు ఒక్కరే నామినేషన్ వేయటంతో ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన 15 మంది సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

## క్షయ నిర్మూలనలో పౌష్టికాహారం ముఖ్యం

డాక్టర్ సుధాకర్ నాయక్



**ప్రజాపక్షం / నస్పూర్ :** క్షయ వ్యాధి నిర్మూలనలో పౌష్టికాహారం, క్రమం తప్పకుండా మందులు వాడటం, ప్రజల్లో అవగాహన కల్పించడం ఎంతో కీలకమని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపు మేరకు ఆరోగ్య బోధకుడు అల్లాడి శ్రీనివాస్ కుమారుడు డాక్టర్ సుమిత్ జన్మదినం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐదుగురు క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్‌ఎంఓ డాక్టర్ శ్రీధర్, పదవీ విరమణ చేసిన ఆర్‌ఎంఓ డాక్టర్ భీష్మ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ మాట్లాడారు. క్షయ బాధితులు కోలుకోవడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. మంచిర్యాల జిల్లాలో ఎన్జీవోలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, సేవా దృక్పథం కలిగిన వ్యక్తుల సహకారంతో బాధితులకు కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్షయ రోగులకు పోషకాహార కిట్లను అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు అల్లాడి శ్రీనివాస్, నాందేవ్ శ్రీనివాస్, క్షయవ్యాధి నియంత్రణ విభాగం సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి బకాయిలు వెంటనే చెల్లించాలి




**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి సంస్థకు ప్రభుత్వం, తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి రావాల్సిన సుమారు రూ.59,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం మందమర్రి ఏరియాలోని కెకె 5, కెకె ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్, జిఎం కార్యాలయం, వర్క్‌షాప్ తదితర విభాగాల్లో కార్మికుల సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు గని కార్మికులకు బోనస్ చట్టం, లాభాల్లో వాటా సాధించడంలో ఎఐటియుసి పాత్ర కీలకమన్నారు. ఈ ఏడాది సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 40 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బకాయిల సాధన కోసం ఈ నెల 9న హైదరాబాద్‌లోని జెన్‌కో ప్రధాన కార్యాలయం ముట్టడిని కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మద్ది కుమారస్వామి, ఎగిటి రాజేశ్వరరావు, కల్వల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల పరిరక్షణ అందరి బాధ్యత




**ప్రజాపక్షం/జన్నారం :** పర్యావరణ సమతుల్యత కోసం వన్యప్రాణులు, అడవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్‌ఆర్‌ఓ బాబా ఖాదర్ వలి అన్నారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందన్‌పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల ప్రాధాన్యతను గుర్తించి వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది మమత, శేషారం, తన్వీర్ పాషా పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు కొత్త బోరుబావి ఏర్పాటు



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:** మండల కేంద్రంలోని 6వ వార్డు, కషీర్ హనుమాన్ వద్ద మరియు గాంధీనగర్‌లో ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం కొత్త బోరుబావి ఏర్పాటు పనులు ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్ తెలిపారు. వార్డు సభ్యులు లోలం సురేష్, ప్రజలు పాల్గొన్నారు.

## కాకా ఆశయ సాధనకు కృషి

మంతెన జగన్మోహన్ రావు



**ప్రజాపక్షం / మంచిర్యాల :** కేంద్ర కార్మిక, జౌళి శాఖ మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు కొనియాడారు. మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కాకా జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు నివాసం నుంచి భారీ జన సమీకరణతో, డప్పు చప్పుల నడుమ మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న కాకా విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ కాకా రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని వారి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకా సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/మందమర్రి :** కార్మికులు, పేదల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నేత గడ్డం వెంకటస్వామి (కాకా) అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కడారి జీవన్‌కుమార్ అన్నారు. సారంగపల్లిలో సోమవారం నిర్వహించిన కాకా 97వ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా కార్మిక సంక్షేమానికి పాటుపడటంతో పాటు విద్యాసంస్థలు నెలకొల్పి బడుగులకు విద్యనందించారని, తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పేదలకు గూడు కల్పించిన కాకా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాను సంతోష్‌కుమార్, సుమలత, వేల్పుల శంకర్, నర్సింగోజు తిరుపతి, ఆకుల అంజి, ఎగుడా రాజమల్లు, సర్పంచులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## వాంకిడి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం




**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రామగిరి రాంబాబు, గౌరవ అధ్యక్షుడిగా పెరుగు జయంత్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎండి రహీత్ పాషా, అల్లోజు రవీంద్ర ప్రసాద్ చారి, ప్రధాన కార్యదర్శిగా ఉప్రే దిలీప్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఎన్. మినేష్ కుమార్, కోశాధికారిగా దుర్గం రాకేష్, ప్రచార కార్యదర్శిగా చాప్లే చేతన్ శర్మలను ఎన్నుకున్నారు. సలహాదారులుగా దుర్గం సునీల్ కుమార్, వెంకటేశ్వర్ రావులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామగిరి రాంబాబు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

# రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కమిటీ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు సోమవారం సుల్తానాబాద్ పట్టణంలో పెద్దపల్లి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మద్దెల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డోంకేన తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బొంగోని కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశం,ఉపాధ్యక్షులుగా పాతూరి లక్ష్మి నారాయణ, బూరుగు అంజయ్య, కోశాధికారిగా ఆషాడం రమేష్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డోంకేన తిరుపతి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ మేరకు చిట్టాపూర్, నడికుడ, సిరిపూర్ గ్రామాలలో ఇటీవలే మరణించిన, అనారోగ్య బారిన పడిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచులు శంకరమ్మ, తూర్పు సమత రాజన్న, పిఏసిఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి, నాయకులు డీలర్ మల్లయ్య, మేకల సతీష్, శరత్, లింగస్వామి, గోవిందు నాయక్, లింగంపల్లి జలంధర్, తదితరులు ఉన్నారు.

# నేడు వేములవాడకు కల్వకుంట్ల కవిత




**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనార్థం మంగళవారం తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కవిత రానుండటంతో, ఈ పర్యటనను వేములవాడ నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర సేన సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు సుమలత పిలుపునిచ్చారు. వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుమలత శర్మ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షురాలిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ ఆవిర్భవించిన వంద రోజుల్లోనే ప్రజల నుండి, ముఖ్యంగా యువతీ యువకుల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు.కవితకు వేములవాడ నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల ప్రజలు, మహిళలు, యువకులు, నాయకులు మరియు అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఘనంగా స్వాగతం పలకాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో తెరాస జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

## బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** భారతీయ కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని బహుజన సేన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జింక శ్రీధర్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా గొప్ప ఆర్థికవేత్తగా కూడా దేశానికి విశేషమైన సేవలు అందించారని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఇంతటి మేధోపరమైన కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కరెన్సీపై కూడా తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక సమానత్వం మరియు రాజ్యాంగ విలువలను అందించిన మహనీయుడి చిత్రాన్ని భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని జింక శ్రీధర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఆర్థిక ఆలోచనలు, సామాజిక న్యాయం, రాజ్యాంగ సేవలను దేశ వ్యాప్తంగా మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# మహా జ్ఞానసంపన్నుడు బాబా సాహెబ్ అంబేద్కర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రాజ్యాంగ నిర్మాత,దీనజనోద్ధారకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఎంఆర్‌పిఎస్ మండల కార్యదర్శి మారంపల్లి మల్లయ్య పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ నామస్మరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సోమవ్వారం నిర్వహించే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మారంపల్లి మల్లయ్య మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాజ్ఞాన సంపన్నుడు బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజ మార్పు కోసం,దళితులు,వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అకుంఠిత దీక్షతో పనిచేసి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు.ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి సోమవారం ఈ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మ ణ్, వేల్పుల రాజేష్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నక్క విజయ్,జేరిపోతుల పోశయ్య,మారంపల్లి రఘు,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మానాల నరేష్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు రేగుంట బాబు,రాపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కనుక నవీన్,ఆత్మకూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మనాల ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్.. నిరుపేదలకు చూపుల పండుగ

## ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్కరూ దృష్టి కోల్పోకూడదు

## లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గ్రామీణ ప్రాంత నిరుపేదల జీవితాల్లో పేరుకుపోయిన అంధకారాన్ని పారద్రోలి, వారి కళ్లలో కొత్త కాంతులు నింపేందుకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. శ్రీరాములపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి శ్రీరాములపల్లితో పాటు రాఘవపట్నం, బి.బి.రాజుపల్లి, మల్లన్నపేట గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్, ప్రోగ్రామింగ్ చైర్మన్, స్థానిక సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ తదితరులు రిబ్బన్ కట్ చేసి ఈ మహత్తర కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్ ప్రసంగిస్తూ.. నిరుపేదలకు చూపునివ్వడం కంటే మించిన పుణ్యకార్యం మరొకటి ఉండదు. గ్రామీణ ప్రాంత ప్రజల ముంగిట్లోకి అత్యాధునిక నేత్ర వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయం. మానవతా దృక్పథంతో నిస్వార్థంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్, సర్పంచ్ శోభన్ గౌడ్ బృందం సమాజానికే ఆదర్శప్రాయం అని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత లేదన్న కారణంతో గ్రామీణ పేదలెవరూ అంధకారంలో మిగిలిపోకూడదన్నదే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం. నిరుపేదల కళ్లలో ఆనందం చూసినప్పుడే మా సేవా ప్రస్థానానికి నిజమైన సార్థకత చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవితా రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు శనిగారపు మల్లేశం,నేరెళ్ల గంగారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,బోయబోతు గంగాధర్, ఆర్ఐ బాబు రెడ్డి, జిపిఓ రజిత, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం /పెగడపల్లి :** కాకా వెంకటస్వామి జయంతి సందర్భంగా సోమవారం పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజాసేవ, గ్రామీణాభివృద్ధి,సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన సేవా జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం,సమానత్వం, ప్రజాసేవ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలంలోని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగొండ కృష్ణ హరి,కాంగ్రెస్ నాయకులు ఓరుగల శ్రీనివాస్, పూసాల తిరుపతి, పురుషోత్తం అనిల్,తడగొండ రాజు, కొత్త శ్రీనివాస్,రవి నాయక్,డికొండ మహేందర్, చాట్ల ప్రశాంత్, ఏలగొండ వెంకటరమణ,మల్యాల ఎల్లయ్య, వినోద్,కస్తూరి మల్లేశం, ఇనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, పవన్ రెడ్డి, మల్యాల ఎల్లయ్య, సర్పంచ్ బలరాం రెడ్డి, ఉపసర్పంచులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

## సర్పంచ్ కర్రే కవిత కుమార్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** :గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం అభివృద్ధి దిశగా కీలక అడుగుగా నిలిచింది.గ్రామ అభివృద్ధి లో భాగంగా గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని సర్పంచ్ కవిత కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత కుమార్, ఉప సర్పంచ్ వివేక్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి





**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి నిరంతరము కృషి చేయడం జరుగుతుందని ముచ్చటగా మూడవసారి అధ్యక్షునిగా ఎన్నికైన కొమరవెల్లి భాస్కర్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మూడోసారి ఏకగ్రీవంగా కొమురవెల్లి భాస్కర్ ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులుగా కొమురవెల్లి రామ్మూర్తి , సెక్రటరీగా పుల్లూరి రమేష్ , క్యాషియర్ గా కొమురవెల్లి శ్రీనివాస్, శ్రీ వాసవి మాత దేవాలయం చైర్మన్‌గా చకిలం మారుతి, సెక్రటరీగా నార్ల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం మ హిళా అధ్యక్షురాలిగా పల్ల అపర్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీల నియామకం పట్ల ఆర్యవైశ్య సం ఘం నాయకులు, సభ్యులు సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం సెంట్రనరి కాలనీలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బిజెపి నేత ములుమూరి శ్రీనివాస్ కాకా వెంకటస్వామి 97వ జయంతి సందర్భంగా ఘనంగానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కు పార్లమెంట్ లో కార్మికుల కోసం వారి పింఛన్ల కోసం పోరాడి ప్రభుత్వాన్ని ఒప్పించి కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ తో పాటు ఆరోగ్య జీవిత కాలం వారికి పింఛన్ ఇప్పించడంలో వెంకట్ స్వామి కృషి మరువలేనిది దేశంలోనే ప్రథమంగా కార్మికుల కోసం పోరాడిన నాయకుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంత బిడ్డ బడుగు బలహీన వర్గాలకు నిజమైన ఆశాజ్యోతి వెంకటస్వామి అని ఆయన అన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గంలోని అర్హులైన 146 మంది లబ్ధిదారులకు రూ.49,21,400 విలువైన చెక్కులను సోమవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పంపిణీ చేశారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి,కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్, సంగి ఆనంద్,ముత్తినేని లక్ష్మ ణ్,ముదుసుల ప్రశాంత్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.